కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
శుక్రవారం 02, జూన్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశానికే తెలంగాణ ఆదర్శం

## రాష్ట్ర 10వ అవతరణ దినోత్సవం సందర్భంగా మంత్రి పువ్వాడ శుభాకాంక్షలు

**ఖమ్మం బ్యూరో, జూన్01-కెరటం న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ దినోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనేక పోరాటాలు, త్యాగాలు,బలిదానాలతో పార్లమెంటరీ ప్రజాస్వామిక పద్దతిలో పోరాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నాం అని అన్నారు. తొమ్మిదేళ్ల అనతి కాలంలోనే ధృఢమైన పునాదులతో సుస్థిరతను చేకూర్చుకున్నందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నాటి ఉద్యమ నినాదాలను వొక్కొక్కటిగా అమలు చేస్తున్నదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సహకారంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరు, తాగునీరు, విద్యుత్తు, విద్య, వైద్యం, రోడ్లు, తదితర మౌలిక వసతులను, స్వల్పకాలిక, ధీర్ఘకాలిక లక్ష్యాలతో కల్పన చేసుకుంటూ వస్తున్నామన్నారు. భారత దేశంలో 29వ రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికి, సహచర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచే స్థాయిలో నిలబెట్టుకున్నందుకు గర్వంగా ఉందన్నారు. సమైక్య రాష్ట్రంలో విస్మరించబడిన రంగాలను, వొక్కొక్కటిగా ఓపికతో, దార్శనికతతో అవాంతరాలను లెక్కజేయకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చక్కదిద్దుకుంటూ వస్తున్నారని అన్నారు. తెలంగాణ సమాజం తొంభైశాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలతో నిండివున్న నేపథ్యంలో వారి అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరింత ప్రగతిని సాధిస్తాం అని మంత్రి పువ్వాడ అజయ్ తెలిపారు.



# రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- కలెక్టర్ వీపీ. గౌతమ్ ఆదేశం

**ఖమ్మం, జూన్01-కెరటం న్యూస్:**

21 రోజుల పాటు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళికతో కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల స్పెషల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడివోలు, మండల వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ వేడుకల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 21 రోజులపాటు జరిగే వేడుకలను అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. జూన్ 3 న చేపట్టే తెలంగాణ రైతు దినోత్సవానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. రైతు వేదికలో చేపట్టే ఈ కార్యక్రమానికి, ఆయా క్లస్టర్ పరిధిలో వచ్చే గ్రామాల నుండి రైతులను సమీకరించాలన్నారు. ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ల ద్వారా రైతులు రైతు వేదికకు ఊరేగింపుగా చేరుకోవాలన్నారు. రైతు వేదికలను ఒకరోజు ముందస్తుగానే విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. సమావేశం ఏర్పాటుచేసి, రైతుబంధు, రైతు భీమా తదితర సంక్షేమ పథకాలపై వివరించాలని, రైతు భీమా లబ్ది పొందిన కుటుంబంతో వారు పొందిన సాయం గురించి వారితోనే పంచుకోవాలని అన్నారు. ముందస్తు సాగు, పంట మార్పిడిలపై అవగాహన కల్పించి, ప్రయోజనాలను వివరించాలన్నారు. వేసవి దృష్ట్యా షామియానాలు, త్రాగునీరు, బోజనాలు సౌకర్యవంతంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం పంట సాగు పద్దతులపై వ్యవసాయ శాఖచే రూపొందించిన గోడపత్రిక, కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగలి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాదికారి వి.వి.అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల పాల్గొన్నారు.








# రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ముస్తాబు

# సోనియమ్మతోనే..

# ప్రత్యేక తెలంగాణ సాకారం

**అమరుల ఆకాంక్షకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పాలన**

**భూ కబ్జాలు, రియల్టర్లకు ప్రభుత్వ పదవులు**

**బీఆర్ఎస్ దుర్మార్గానికి 9 ఏండ్లు**

**పీసీసీ సభ్యులు,నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్**

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు**

**సోనియమ్మ చిత్ర పటానికి పాలభిషేకాలు చేయాలి**



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఆల్ ఇండియా కాంగ్రెస్ అధినేత్రి, తెలంగాణ తల్లి సోనియమ్మతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని పీ సీ సీ సభ్యులు నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ అన్నారు.హత్ సే హత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం రఘునాథపాలెం మండలంలో పరికలబోడు తండా,లచ్చిరం తండా, ఎన్ వి బంజరలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్ల నాటి కల కాంగ్రెస్ పార్టీ తోనే అదీ అమ్మ సోనియమ్మతోనే సాధ్య పడిందని అన్నారు. అమరవీరుల కుటుంబాలను, అమరవీరులను అవమానపరిచి కేసీఆర్ భూ కబ్జాదారులకు, రియల్టర్లు ప్రభుత్వ పదవులు కట్టబెట్టారని ఎద్దేవా చేసారు. అమరవీరుల ఆత్మ బలిదానాలను గౌరవించిన అమ్మ సోనియమ్మ ప్రత్యేక తెలంగాణ తో తెలంగాణ ప్రాంతానికి న్యాయం జరుగుతుందని భావించి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీకి మనుగడ ఉండదని తెలిసినప్పట్టికీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత సోనియమ్మది అని అన్నారు. నేడు కేసీఆర్ ఉద్యమ ఆకాంక్షలను తుంగలో తొక్కి తన బినామీలకు తన కుటుంబానికి పదవులు కట్టబెట్టి తెలంగాణ ప్రాంత వాసులను దోపిడీ చేస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిదులను కొనుగోలు చేసి ప్రజాస్వామ్యన్ని ఖూనీ చేసే నీచ సంస్కృతి కి తెర లేపరని విమర్శించారు. నేడు రాష్ట్రంలో కేంద్రంలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే బ్రిటిష్ మరియు నిజం దొరల పాలన గుర్తు వస్తుందని అన్నారు. ఈ రెండు ప్రభుత్వాలను తరిమి కొట్టాలంటే కాంగ్రెస్ కు బలం చేకూర్చాలని అన్నారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక ఎన్నికల గెలుపుతో మోడీ బ్రిటిష్ ప్రభుత్వానికి భయం పట్టుకుందని త్వరలోనే దేశం విడిచి పోవడం ఖాయం అని అన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో బీఆర్ఎస్ కు ఎన్నికల భయం పట్టుకుందని ప్రజలు వాస్తవాలను గ్రహిస్తున్నరని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామాల్లో ప్రతి ఒక్కరూ సోనియమ్మ చిత్ర పటానికి పాలభిషేకాలు చేసి అమ్మకు కృతజ్ఞతలు తెలపాలని పిలుపునిచ్చారు.రఘునాథ పాలెం మండల అధ్యక్షుడు భూక్యా బాలాజీ గారు, మారం కరుణాకర్ రెడ్డి గారు, కొంటేముక్కుల నాగేశ్వరరావు గారు ఏలూరి రవికుమార్ గారు, నరేష్,వసీం, యశ్వంత్, నాని, పరికలబొడు తండా గ్రామ కాంగ్రెస్ నాయకులు మూరలీ, బాన్సి లాల్, నరేష్, హనుమ, భాష, మదన్ లాల్, చందర్, నరేష్, మోతీలాల్, వెంకట్రామ్, హేమ్మల తదితరులు పాల్గొన్నారు.



## రామాలయంలో గాలిగోపురం ప్రతిష్ఠ

### హాజరైన ఎంపీ ఎంపీ రవిచంద్ర దంపతులు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం ఎన్ఎస్పీ కాలనీలోని సీతారామాంజనేయ ఆలయ మహారాజ గాలిగోపురం ప్రతి ష్ఠాపన మహో త్సవం గురువారం ఘనంగా జరిగింది. కా ర్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ దం పతులకు వేద పండితులు పూర్ణకుంభం,మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు.గాలి గోపురంతో పాటు ప్రతిష్ఠాపన జరిగిన లక్ష్మీదేవి, అండాలు, గోదాదేవి జయవిజయ అమ్మ వార్లకు, శ్రీసీతారామచంద్ర, ఆంజనేయ స్వాములకు రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు గోత్రనామంతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేదపండితులు వారికి ఆశీర్వచనాలు పలికి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. గాలిగోపురం ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా ఆలయ పరిసరాలు రామనామస్మరణతో మారుమ్రోగాయి. సుమారు మూడు గంటల పాటు కొనసాగిన ఈ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రద్ధాసక్తులతో పూజలు చేశారు. రాజగోపురం ప్రతిష్ట అనంతరం ఆలయ మెట్ల మార్గం నుంచి అతిథులు, భక్తులు రాజ ప్రవేశం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్లు పగడాల శ్రీవిద్య, శీలంశెట్టి వీరభద్రం, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, శ్రీరామ భక్తమండలి ఛైర్మన్ మోత్కూరు మురళీధర్ రావు, ఆలయ పూజారి వెంకటరమణాచార్యులు, నగర ప్రముఖులు పారా నాగేశ్వరరావు ఆకుల గాంధీ, శెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50శాతం రాయితీ ఇప్పించండి

### డీఈఓ రోహిణీకి హెచ్ యూజే ప్రతినిధుల వినతి

బషీర్ బాగ్, కెరటం న్యూస్



ప్రైవేటు స్కూళ్లలో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇప్పించాలని హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ప్రతినిధులు (హెచ్ యూజే%--% టీడబ్ల్యూజేఎఫ్) విద్యాశాఖ అధికారులను కోరారు. గురువారం నాంపల్లిలోని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈఓ ఆర్.రోహిణీని హెచ్ యూజే ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందించారు. హైదరాబాద్లో పనిచేస్తున్న దాదాపు జర్నలిస్టులంతా పేద, మధ్యతరగతికి చెందిన వారేననీ చెప్పారు. ప్రస్తుతం ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు అధికంగా ఉన్నాయనీ, దీంతో వాటిల్లో చదివిస్తున్న జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారనీ తెలిపారు. తమ పిల్లల చదువులు జర్నలిస్టులకు భారంగా మారాయనీ ఆమెకు వివరించారు. జర్నలిస్టుల జీవన ప్రమాణాలను, ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని, వారి పిల్లలకు కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో 50శాతానికి తగ్గకుండా ఫీజులో రాయితీ ఇప్పించాలనీ డీఈఓకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తగిన ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. దీనికి డీఈఓ రోహిణీ సానుకూలంగా స్పందించారు. డీఈఓను కలిసిన వారిలో హెచ్ యూజే అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అరుణ్ కుమార్, బి. జగదీశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంద్ర నవీన్, ట్రెజరర్ రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాగవాణి, వైస్ ప్రెసిడెంట్ మాధవరెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## భవన్ నిర్మాణ కార్మికులకు పని భద్రత కల్పించాలి



### ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి రామయ్య డిమాండ్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

భవన నిర్మాణ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో వాగ్దానం చేసిన మోటార్ సైకిల్ ను వెంటనే ఇవ్వాలని, ఉపాధి భద్రత తో కూడిన చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి రామయ్య డిమాండ్ చేశారు, ఈరోజు (గురువారం) రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ ఇతర కార్మికుల సంఘం (ఐ.ఎఫ్ టి యు అనుబంధం) జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు పేరబోయిన ఎంకన్న అధ్యక్షతన జరిగింది. దీనిలో జి రామయ్య మాట్లాడుతూ సంక్షేమ బోర్డులో వేలాదిమంది కార్మికులు బెనిఫిట్స్ కోసం అప్లై చేసుకుని సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ రావట్లేదని వారు ఆరోపించారు, పెళ్లి కానుకను 50000 పెంచాలని, నేచురల్ డెత్ ను ఐదు లక్షలు, యాక్సిడెంట్ డెత్కి 10 లక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు, ఇప్పటికీ పెరిగిన ధరల వల్ల కార్మికులకు వచ్చే వేతనాలు సరిపోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు విమర్శించారు, కావున పెంచిన ధరలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు, కార్మికులకు కార్మిక చట్టాలను అమలు చేయాలని పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు, తెలంగాణ ప్రభుత్వం నిర్మాణ కార్మికులకు పెన్షన్ను 50 సంవత్సరాలు దాటిన వారికి ఐదు వేల రూపాయలు మంజూరు చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టియు నగర అధ్యక్షులు కంకణాల శ్రీనివాస్, తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోసి పుల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గొడుగు విజయ్, జిల్లా సహాయ కార్యదర్శి శీలం లెనిన్, జిల్లా నాయకులు జి రవీందర్, బి రమేష్, బి కోటేశ్వరరావు, కందుల వెంకటేశ్వర్లు, మేక వెంకయ్య, భిక్షం, తదితరులు పాల్గొన్నారు,

## కామ్రేడ్ అమరజీవి పిల్లుట్ల వెంకన్న గారి ఆశయాలను నెరవేరుద్దాం

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్

ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్



కామ్రేడ్ అమరజీవి పిల్లుట్ల వెంకన్న ఆశయాలను నెరవేరుద్దామని సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ అన్నారు ఈరోజు సిపిఎం 3 టౌన్ ఆఫీసులో కామ్రేడ్ అమర జీవి పిల్లుట్ల వెంకన్న గారి 27వ వర్ధంతి సభ జరిగింది. ముందుగా చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం జరిగిన సంతాప సభకు సిపిఎం 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లుట్ల వెంకన్న గారు సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా సుదీర్ఘకాలము పనిచేశారనీ కార్యకర్తలను క్రమశిక్షణ పెట్టడంలో ఆయన కు ఆయనే సాటి అని అలాగే ఏ కార్యకర్త ఏ పని చేస్తున్నాడు అని నిర్మాణపరంగా తెలుసుకోవడంలో చాలా అనుభవం ఉన్నవాడని కార్యకర్తలను గుర్తించడంలో ఆయనకు ఆయనే సాటి అని ఎప్పుడూ కార్యకర్తలను ప్రజలు ఉండి నిత్యం పనిచేయాలని సూచించేవారు ఆయన పార్టీకి ఏదైతే ఆశయాల కోసం పనిచేశారో మనం కూడా ఆయన ఆశయాలు నెరవేర్చుటానికి పనిచేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు మరియు 35వ డివిజన్ కార్పొరేటర్ వేల్లంపల్లి వెంకట్రావు, పత్తిపాక నాగ సులోచన, షేక్ సైదులు, షేక్ ఇమామ్, శీలం వీరబాబు, షేక్ బాబు,రంగు హనుమంత చారి, సారంగి పాపారావు, పున్నయ్య చౌదరి, యమ్మని వెంకటేశ్వర్లు, ఆవుల శ్రీను, హెచ్ పేరయ్య, నూకల నాగేశ్వరరావు, నల్ల మాస వీరస్వామి, బానోతు బద్రు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎంపీని అరెస్టు చెయ్యాలి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ నుబర్తరఫ్ చేసి, వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎస్ పిలుపుమేరకు గురువారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డుపై దోరేపల్లి పెట్రోల్ బంకు దగ్గర దిష్టిబొమ్మ ఏ ఐ పీ కే ఎస్, ఏ ఐ కె ఎస్ ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐపీకేఎస్, ఎఐకెఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శులు ఆవుల వెంకటేశ్వర్లు, బొంతు రాంబాబులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బేటి బచావో, బేటి పడావో అనే నినాదం ఇస్తూ మహిళలని రక్షించాలని చెప్పి మాట్లాడుతున్నాడు. మరోవైపు బిజెపి పార్టీ ఎంపీలే మహిళలను లైంగికంగా వేధిస్తున్నారన్నారు. దేశానికి గర్వకారణమైన మల్లయోధులైన మహిళా క్రీడాకారులను మానసికంగా, లైంగికంగా ఏడిపిస్తున్నారని చెప్పి, గత నెల రోజులుగా దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతుంటే నరేంద్ర మోడీ చూసి చూడనట్లుగా ఉండటం దేనికి సంకేతమో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు, క్రీడాకారులైన రెజ్లర్లు అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి పథకాలు తీసుకొచ్చి దేశానికి గర్వకారణమైన మహిళా క్రీడాకారులను ఆ సంఘం అధ్యక్షుడు బిజెపి పార్లమెం టు సభ్యుడు బ్రిజ్ భూషణ్ వారిని మానసికంగా వేధిస్తున్నాడని చెప్పి మహిళా క్రీడల శాఖ మంత్రి మరియు పోలీసుశాఖ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని మహిళ క్రీడాకారులు ఆవేదన చెందుతున్నా రన్నారు. పార్లమెంటు భవనాన్ని ప్రారంభిస్తున్న ప్పుడు అటు రాష్ట్రపతి అయిన ఆదివాసీ గిరిజన మహిళను పిలవక పోవడం,,మరోపక్క రెజ్లర్లు పార్లమెంటు సాక్షిగా అక్కడి ఎస్పీ ముందుగా ఎస్పి మీరు ముందుగా ఇక్కడ నుండి వెళ్లకపోతే కాల్చి చంపుతామని చెప్పి దేశ మహిళా క్రీడాకారులను బెదిరించడం అంటే దీని పర్యవసానములు బిజెపి తీరును అర్థం చేసుకోవచ్చన్నారు. పార్లమెంటును ముట్టడిస్తారేమోనని రెజ్లర్లను అరెస్టు చేశారు.రెజ్లర్లు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆందోళన చేస్తుంటే పరిష్కరించకపోగా బెదిరిం చడం,వారిని మాట్లాడకుండా అరెస్టు చేయడం పాశవికమైన చర్యని వారు విమర్శించారు. ఇప్పటికైనా వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎస్, ఏఐకెటస్ అధ్యక్షులు మరీదు నాగేశ్వర రావు, మాదినేని రమేష్ సీఐటీయ, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విష్ణువర్ధన్ ,కళ్యాణ వెంకటేశ్వరరావు, జిరామయ్య, ఆవుల అశోక్ కుమార్ మహిళా సంఘం పివోడబ్ల్యు అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ శిరోమణి బి ఝాన్సీ ఏఐపికెఎంఎస్.జిల్లా కార్యదర్శి బందెల వెంకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి ఆజా ద్ నాయకుడు కేళతు లక్ష్మణ్ మారుతి మల్లయ్య ధరావతు లక్ష్మణ్ ధరావత్ చందు మేర సాహెబ్ పాల్గొన్నారు.





## దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కార్యాచరణ

### కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

21 రోజుల పాటు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళికతో కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల స్పెషల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడివోలు, మండల వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ వేడుకల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 21 రోజులపాటు జరిగే వేడుకలను అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. జూన్ 3 న చేపట్టే తెలంగాణ రైతు దినోత్సవానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. రైతు వేదికలో చేపట్టే ఈ కార్యక్రమానికి, ఆయా క్లస్టర్ పరిధిలో వచ్చే గ్రామాల నుండి రైతులను సమీకరించాలన్నారు. ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ల ద్వారా రైతులు రైతు వేదికకు ఊరేగింపుగా చేరుకోవాలన్నారు. రైతు వేదికలను ఒకరోజు ముందస్తుగానే విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. సమావేశం ఏర్పాటుచేసి, రైతుబంధు, రైతు భీమా తదితర సంక్షేమ పథకాలపై వివరించాలని, రైతు భీమా లబ్ది పొందిన కుటుంబంతో వారు పొందిన సాయం గురించి వారితోనే పంచుకోవాలని అన్నారు. ముందస్తు సాగు, పంట మార్పిడిలపై అవగాహన కల్పించి, ప్రయోజనాలను వివరించాలన్నారు. రైతువేదికలో ప్రభుత్వం రైతులకు అందించిన సంక్షేమ పథకాలపై స్క్రీన్‌పై డాక్యుమెంటరీ ప్రదర్శించాలన్నారు. రోజువారి కార్యక్రమాలను ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ తీయించాలన్నారు. వేసవి దృష్ట్యా షామియానాలు, త్రాగునీరు, బోజనాలు సౌకర్యవంతంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం పంట సాగు పద్ధతులపై వ్యవసాయ శాఖచే రూపొందించిన గోడపత్రిక, కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగలి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాదికారి వి.వి.అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, ఏ.డి.ఏ సరిత, తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ ధర్నాను జయప్రదం చేయాలి

### ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ పిలుపు

### ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరద్ నాయక్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కరపత్ర ఆవిష్కరణ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



రాజేష్ నాయక్ బద్రు నాయక్ మాట్లాడుతూ చలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద ధర్నాను గిరిజనప్రజలు మేధావులు. ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రజలను విచ్ఛిన్నం చేయడానికి సన్నాహం పన్నింది అందులో భాగంగానే 11 బీసీ కులాలను 35 లక్షల జనాభా షెడ్యూల్ తెగల్లో కలపడానికి అసెంబ్లీలో తీర్మానం చేసి తన కుటిల ప్రయత్నానికి శ్రీకారం చుట్టింది ఈ కులాలను ఆర్థిక సామాజిక రాజకీయ వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెంది ఉన్నాయి ఈ కులాలను ఎస్టీ జాబితాలు చేసినట్లయితే గిరిజన ప్రజల మనుగడకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నది అందుకే నంగారవేరి లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ టి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వ్యతిరేకించాలని తీర్మానిం చడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్య క్షుడు బద్రు నాయక్, కోటేష్ నాయక్, జంపా నాయక్, వీరన్న నాయక్ రావూరి వెంకటేశ్వర్లు ఉన్నారు.

## దశాబ్ది ఉత్సవాల్లోనైనా ఆదరించండి 1969 తొలి తెలంగాణ ఉద్యమకారుల విజ్ఞప్తి




ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధన కొరకు పోరాడి జైలు జీవితం గడిపి నేడు వృద్ధాప్య దశలో ఇబ్బందులు పడుతున్న 1969 తొలి తెలంగాణ ఉద్యమకారులమైన మమ్ములను తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలోనైన ఆదరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సుధాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1969 నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు చేసి సర్వం కోల్పోయి వృద్ధాప్య దశలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు . 2015లో 50మందిని 1969 ఉద్యమకారులుగా గుర్తించి ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరావు చేతుల మీదుగా సన్మానం చేశారని గుర్తు చేశారు . నాటి నుండి నేటి వరకు ప్రభుత్వపరంగా మాకు ఎటువంటి సహకారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు . జూన్ 2 నుండి తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో తొలి ఉద్యమకారులుగా ఉన్న మాకు పింఛన్లు , డబుల్ బెడ్ రూమ్ లు , రైలు బస్సులలో ఉచిత ప్రయాణం , ఆరోగ్య రక్షణ సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు .

ఈ విలేకరుల సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోయ వెంకట నారాయణ , కల్వకుంట్ల హనుమంతరావు , కొండ మనోహర్ , గట్టు మోహన్ రావు , పసుపులేటి కృష్ణమూర్తి , ప్రకాష్ రావు , నరసయ్య , కూరపాటి కృష్ణమూర్తి , తప్పీ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## 4న తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఎన్నికలు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం నగర కమిటీ తేదీ 04-06-2023 ఉదయం 7 గంటల నుండి 1:00గంట వరకు 11 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఎన్నికల నిర్వహణ పూర్తి ఏర్పాట్లు అయినట్లు సంఘ ఆహ్వాన సంఘ చైర్మన్ శ్రీ విజయగిరి సదానంద చారి ప్రధాన ఎన్నికల అధికారి విశ్వనాధుల పాపాచారి తెలియజేశారు . నగర ఎన్నికలకు నగరంలో సంఘ సభ్యత్వం స్వీకరించి ఓటుగా నమోదు అయిన విశ్వబ్రాహ్మణులు ఎన్నడూ లేని విధంగా ఉత్సాహభరితంగా ఓటింగ్ లో పాల్గొనుటకు సిద్ధంగా ఉన్నారని పోటీలో ఉన్న అభ్యర్థులు ఉత్సాహంగా ఏ అద్భావ వాతావరణంలో గడప గడపగడపకు తిరిగి ప్రచారం గావించుకొనడం విశేషం తేదీ 30- 4 -2023 వరకు సంఘం యొక్క నిబంధన ప్రకారం సంఘంపై ఉన్న అభిమానంతో సభ్యులుగా చేరి ఓటు నమోదు చేసుకున్నారు . ఆ రోజు వరకు సభ్యత్వం స్వీకరించని వారు సంఘ సభ్యత్వం తీసుకోవాలని కోరుకున్న వారికి సభ్యత్వ నమోదు చేసుకునే అవకాశం కలదు కానీ వారికి తేదీ 4-06- 2023న జరిగే పోలింగ్లో ఓటు హక్కు కలిగి ఉండరని తెలియజేశారు . గత రెండు రోజులుగా సంఘ సభ్యత్వం లేని వారు వేరే సంఘాలలో నాయకులుగా చలామణి అవుతున్న ఒకరిద్దరూ సంఘ నిర్వాహకులపై తప్పుడు ప్రచారం చేస్తూ పత్రికలలో ప్రకటనలు ఇచ్చుచున్నారు వారికి సంఘానికి ఎలాంటి సంబంధం లేదని వారిపై సంఘం తీసుకునే చట్టబద్ధమైన చర్యలకు బాధ్యత వహించవలసి ఉంటుందని తెలియజేశారు.